
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 29.0
కనిష్ఠం 23.4
ANDHRAJYOTHY

నల్లగొండ
5
ఆదివారం 19 అక్టోబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.70 (308.1702)	53,035	53,035
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.40 (4.30)	2,034.36	1,663.85
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (44.0352)	30,548	37,760

చికెన్ ధరలు | లైవ్ : రూ.142 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

చివరి రోజు భారీగా


నల్లగొండలో దరఖాస్తుదారులతో కిటకిట

జిల్లాలో 2025-27 ఎక్సైజ్ సంవత్సరానికి సంబంధించి 154 మద్యం దుకాణాలకు శనివారం చివరి రోజు భారీగా దరఖాస్తులు వచ్చాయి. గడువు ముగిసే సమయానికి ఇంకా దరఖాస్తుదారులు వేచి ఉండడంతో వారందరి నుంచి దరఖాస్తులను రాత్రి వరకు తీసుకున్నారు. మొత్తంగా 4,610 దరఖాస్తులు వచ్చాయి.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)

- బంద్ అయినా టెండర్ల దాఖలుకు బారులు తీరిన ఆశావహులు
- ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసిన ఎక్సైజ్‌శాఖ
- రాత్రి వరకు కొనసాగిన దరఖాస్తుల ప్రక్రియ

రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగినప్పటికీ మద్యం టెండర్ల కోసం రామగిరిలోని జిల్లా ఎక్సైజ్‌కార్యాలయం, మిర్యాలగూడ రోడ్డులోని ఎక్సైజ్‌స్టేషన్ వద్ద అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. శనివారం రద్దీ ఉంటుందనే అంచనాతో ముందస్తుగానే ఆయా కార్యాలయాల్లో అదనపు కౌంటర్లు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. జిల్లాలో శనివారం ఒక్కరోజే సాయంత్రం అధికారికంగా గడువు ముగిసిన సమయానికి 1,120 దరఖాస్తులు రాగా, రాత్రి 7గంటల వరకు ఈ సంఖ్య 1,885 దాటింది. సెప్టెంబరు 26నుంచి మొదలైన దరఖాస్తుల ప్రక్రియలో ఈ నెల 17 వరకు మొత్తం 2,439 దరఖాస్తులు రాగా, శనివారం రాత్రి 2,171 దరఖాస్తులు రాగా, మొత్తం 4,324వచ్చాయి. దరఖాస్తుదారులు క్యూలో వేచిఉండడంతో వారందరి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఎక్సైజ్‌శాఖ సమయాన్ని సడలించడంతో రాత్రి 12గంటల వరకైనా అందరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఎక్సైజ్ జిల్లా అధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని దర్వేశిపురం మద్యం దుకాణానికి అత్యధికంగా టెండర్లు దాఖలయ్యాయి. జిల్లాలో 154 దుకాణాల్లో ఎస్టీలకు 4, ఎస్సీలకు 14, గౌడ సామాజికవర్గానికి 34 షాపులు కేటాయించారు. జనరల్ దుకాణాలకు, ప్రధానంగా మండలాల్లో ఒక్కోదుకాణం ఉన్నచోట, పట్టణాల్లో, జాతరలు, ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లోని దుకాణాలు, జాతీయరహదారులు, పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లోని దుకాణాలకు ఎక్కువ దరఖాస్తులు వస్తాయని భావించినట్టే శనివారం సాయంత్రం వరకు ఉన్న సమాచారం మేరకు దర్వేశిపురంలోని దుకాణానికి 132, వెలిమనేడు దుకాణానికి 72, కంచనపల్లికి 66 దరఖాస్తులు వచ్చాయి. తుది వివరాలు ప్రకటిస్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

గతం కంటే తగ్గిన దరఖాస్తులు

జిల్లాలో 2023-25 ఎక్సైజ్ సంవత్సరంలో భారీగా దరఖాస్తులు నమోదయ్యాయి. అప్పుడు రూ.2లక్షల నాన్‌రీఫండబుల్ ఫీజు కొనసాగింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఆ ఎక్సైజ్ సంవత్సరం పరిధిలోకి వస్తాయనే అంచనా ఉండడం, అంతకుముందే జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో భారీగా మద్యం విక్రయాలు నమోదవడం వంటి కారణాలతో ఆ ఏడాది టెండర్ల గిరాకీ భారీగా కొనసాగింది. అప్పటి టెండర్లలో మొత్తం 154 దుకాణాలకు 7,057 దరఖాస్తులు రాగా, రూ.141.114 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరడం రికార్డుగా నమోదైంది. ఈసారి టెండర్ ఫారాల దర రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచడంతో పాటు ఎన్నికల వంటి భారీ కార్యక్రమాలు లేకపోవడంతో దరఖాస్తులు తగ్గినట్టు భావిస్తున్నారు. దరఖాస్తు ఫీజు దర పెంచడంతో దరఖాస్తుల సంఖ్య తగ్గినా ఆదాయం తగ్గకపోవచ్చని ఎక్సైజ్‌శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం 4,610 దరఖాస్తులు రాగా, రూ.138.30కోట్ల ఆదాయం సమకూరింది.

అత్యధికంగా దర్వేశిపురం దుకాణానికి దరఖాస్తులు

కనగల్,అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): దర్వేశిపురం మద్యం షాపు అత్యధికంగా 144 దరఖాస్తులతో జిల్లాలో వరుసగా రెండోసారి తొలిస్థానంలో నిలిచింది. కనగల్ మండలంలో నాలుగు మద్యం దుకాణాలు ఉండగా,టెండర్ ఫీజు పెంచడంతో దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. గత టెండర్‌తో పోల్చితే 79 దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. దరఖాస్తులు తగ్గినా పెంచిన టెండర్ ఫాజు కారణంగా ఆదాయం మాత్రం పెరిగింది. కనగల్ వైన్స్-1కు 51 దరఖాస్తులు, కనగల్-2కు 34, చెట్లచెన్నారం 43, దర్వేశిపురం దుకాణానికి అత్యధికంగా 144 చొప్పున మొత్తం 351 దరఖాస్తులు వచ్చాయని నల్లగొండ ఎక్సైజ్ సీఐ శివప్రసాద్ తెలిపారు.

బంద్ ప్రభావంతో డీడీల కోసం పాట్లు

మద్యం టెండర్లకు చివరి రోజే బీసీ బంద్ కొనసాగడంతో పలువురు దరఖాస్తుదారులు డీడీలు, చలానాలు తీసేందుకు ఇబ్బందులు పడ్డారు. బంద్ నేపథ్యంలో బ్యాంకులు తలుపులు వేసుకొని కార్యకలాపాలు కొనసాగించడంతో డీడీలు, చలానాలు తీసేందుకు వెళ్లిన మద్యం వ్యాపారులు ఇబ్బందిపడ్డారు. చాలా సమయం వరకు తలుపులు తీయకపోవడంతో బ్యాంకు అధికారులతో పరిచయం ఉన్న వారు ఫోన్లు చేసి షట్టర్లు తీయించి డీడీలు తీసి, వాటిని దరఖాస్తు ఫారాలతో కలిపి సమర్పించారు. బీసీ బంద్ విషయంలో ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ బ్యాంకులపై ఆ ప్రభావం ఉండకపోవచ్చనే అభిప్రాయంతో పాటు, పలువురు అప్పటికప్పుడు దరఖాస్తులు చేయాలని నిర్ణయించుకొని రావడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని భావిస్తున్నారు.

బంద్ సక్సెస్

- స్తంభించిన జనజీవనం
- సంపూర్ణ బంద్ పాటించిన వ్యాపార వాణిజ్య సంస్థలు
- మధ్యాహ్నం తర్వాతే రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు
- రూ.70లక్షలకు పైగా ఆదాయం కోల్పోయిన సంస్థ
- కార్ షోరూంపై బీజేపీ కార్యకర్తల దాడి




నల్లగొండ బస్టాండ్‌లో అఖిలపక్షం ఆందోళన

నల్లగొండ/నల్లగొండ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు గళమెత్తాయి. ర్యాలీలు, రాస్తారోకోలు, నినాదాలతో జిల్లా మార్మోగింది. జనజీవనం పూర్తిగా స్తంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ప్రశాంతంగా సాగింది. జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోదరుడికి చెందిన పవన్‌మోటార్స్ షోరూంపై కొందరు బీజేపీ కార్యకర్తలు రాళ్లతో దాడిచేయడంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. రీజియన్ పరిధిలోని ఏడు డిపోల పరిధిలో మధ్యాహ్నం 2.30గంటల తరువాతే బస్సులు నడిచాయి. దీంతో ఆర్టీసీ రూ.70లక్షల వరకు ఆదాయం కోల్పోయింది. బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. శనివారం తెల్లవారు జామున 4గంటల నుంచే బీసీ సంఘం నాయకులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు బస్టాండ్‌కు చేరుకొని బస్సులను కదలనివ్వలేదు. అనంతరం పోలీసుల అనుమతితో డిపోల నుంచి బస్సులు కదిలాయి. బీసీ బంద్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు వామపక్షాలు మద్దతిచ్చాయి. విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సినిమా థియేటర్లు, పెట్రోల్‌బంకులు, హోటళ్లు మూతపడ్డాయి. రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండలో నిర్వహించిన బంద్‌లో ఎమ్మెల్యే బాలునాయక్‌తో పాటు అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారు. పీఏపల్లి, కొండమల్లేపల్లి, చండూరు, చింతపల్లితో పాటు అన్ని మండలాల్లో బంద్ విజయవంతమైంది. తిరుమలగిరి (సాగర్), నకిరేకల్, దామచర్ల, కట్టంగూర్‌లో బంద్ ప్రశాంతంగా సాగింది. నల్లగొండలో జరిగిన బంద్‌లో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, వైద్యుల సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, చీర పంకజ్‌యాదవ్, కొండూరు సత్యనారాయణ, బోనగిరి దేవేందర్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, పిల్లి రామరాజుతో పాటు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

రిజర్వేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది


నల్లగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

నల్లగొండ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. బీసీ బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్జీ కళాశాల మీదుగా రామగిరి, బస్టాండ్, ప్రకాశంబజార్, దేవరకొండ రోడ్డు, డీఈవో ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశంలో మార్పు కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి గవర్నర్‌కు పంపామని, రిజర్వేషన్లకు బీజేపీనే మొదటి నుంచి మోకాలడ్డుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు న్యాయం చేసేలా కృషి చేశారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పున్న కైలాష్‌నేత, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్‌సుందర్, కత్తుల కోటి, తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో ఏపీ గవర్నర్ పర్యటన

- స్వాగతం పలికిన నల్లగొండ, పల్నాడు జిల్లా కలెక్టర్లు
- సాగర్‌లో తెలంగాణ, నాగార్జునకొండపై ఏపీ పోలీసుల పటిష్ఠ భద్రత
- నాగార్జునకొండలో మ్యూజియాన్ని ఆసక్తిగా తిలకించిన గవర్నర్


నాగార్జునసాగర్ హిల్‌కాలనీ హెలీప్యాడ్ వద్ద ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాగార్జునసాగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. శనివారం ఉదయం 11 గంటలకు విజయవాడ నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.50 గంటలకు బీసీ గురుకుల పాఠశాల మైదానంలో ఉన్న హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. నాగార్జునసాగర్‌కు చేరుకున్న ఆయనకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏపీ రాష్ట్రం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, పల్నాడు ఎస్పీ కృష్ణారావు పుష్పగుచ్ఛాలు, బుద్ధుడి ప్రతిమను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్‌లో 12 గంటలకు పర్యాటకశాఖ అతిథిగృహం విజయవిహార్‌కు చేరుకున్నారు. అక్కడ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం 3.20 వరకు విశ్రాంతి తీసుకొని 3.30 గంటలకు హిల్‌కాలనీ డౌన్ పార్క్ వద్ద ఉన్న లాంచీస్టేషన్‌కు చేరుకొని అక్కడ నుంచి ప్రత్యేక లాంచీలో జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు 4.30 గంటలకు చేరుకున్నారు. అక్కడ మ్యూజియం, బౌద్ధమత స్తూపాలను, నమూనాలను, బుద్ధుడి బంగారు ధాతువును తిలకించారు. మ్యూజియంలో భద్రపరిచిన బౌద్ధమత నమూనాలను ఆసక్తిగా తిలకించారు. తిరిగి సాయంత్రం 6.30 గంటలకు విజయవిహార్ అతిథిగృహానికి చేరుకున్నారు. శనివారం రాత్రి బస చేసి ఆదివారం ఉదయం సాగర్ ప్రధాన డ్యాంను సందర్శించి తిరిగి సాయంత్రం విజయవాడకు బయలుదేరి వెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పర్యటన సందర్భంగా సాగర్ హిల్‌కాలనీలో తెలంగాణ పోలీసులు, నాగార్జునకొండపై ఏపీ పోలీసులు పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, విద్యుత్, పర్యాటక, నీటిపారుదల, ఫుడ్‌సేఫ్టీ, పోలీస్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, ట్రాఫిక్ పోలీస్, తదితర శాఖలు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యా బోధనకు 'డిజిటల్' వెలుగులు

- ఖాన్ అకాడమి కంటెంట్‌తో సైన్స్, గణితంలో ఆన్‌లైన్ క్లాసులు

రాష్ట్రంలో న్యాస్(ఎన్ఏఎస్), ఇతర మూల్యాంకనంలో అభ్యసన అంతరాలను పరిష్కరించేందుకు ఖాన్ అకాడమీ కంటెంట్‌ను ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. 6 నుంచి 10వ తరగతి హైస్కూల్, జూనియర్ కళాశాలల విద్యార్థులకు తరగతి బోధనకు అనుగుణంగా డిజిటల్ కంటెంట్ ఉపయోగించి ఫలితాలు మెరుగుపర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి పాఠశాలలకు డిజిటల్ లెర్నింగ్ పుస్తకాలను సైతం సరఫరాచేశారు.

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ)

7

స్కూల్ బస్సులను బాధ్యతతో నడపాలి

డీఎస్పీ శివరాంరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ బస్సు డ్రైవర్లు అన్ని జాగ్రతలు తీసుకోని బాధ్యతతో నడపాలని డీఎస్పీ శివరాంరెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోవడం ప్రతీ ఒక్కరిని కలిసివేసిందన్నారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు డ్రైవర్లు జాగ్రత పాటించాలన్నారు. వాహనాలు కండీషన్‌లో ఉండాలని, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, టూటౌన్ సీఐ రాఘురావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, టూటౌన్ ఎస్ఐ సైదులు, జయకర్, నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరావు

మిర్యాలగూడ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక అమరవీరుల స్మారక భవన్‌లో శనివారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. పోడు భూములకు పట్టాలు, సంక్షేమ హాస్టళ్లలో మెస్‌చార్జీల పెంపు ఉద్యమాలతోనే సాధ్యమైనట్లు తెలిపారు. తెలంగాణలో సోయం బాపురావు, తెల్ల వెంకట్రావు లాంటి వారు సమాజ వ్యతిరేకులుగా మారి గిరిజన తెగల మధ్య వైరుధ్యాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి నిధులు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. తండాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నికున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా ధరావత్ రవీందర్, కార్యదర్శిగా ధీరావత్ రవినాయక్, ఉపాధ్యక్షుడిగా ధనావత్ రవి, సహాయకార్యదర్శి బాదావత్ శ్రీను ఎన్నికయ్యారు.

పర్యాటక పోలీసులు వచ్చేశారు

- పర్యాటకులకు భద్రత కల్పించడం
- పర్యాటకాన్ని ప్రోత్సహించడం లక్ష్యం
- యాదాద్రి జిల్లాకు15 మంది కేటాయింపు
- జిల్లాకు 10 మంది

6


వరికి ఎండు తెగులు

- సస్యరక్షణ చర్యలతో నివారణ

7

588.70 అడుగుల వద్ద సాగర్

డిసెంబరు 13, 14న సాగర్ ఏపీఆర్జేసీ స్వర్ణోత్సవం


హైదరాబాద్‌లో స్వర్ణోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు

పంజాగుట్ట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (ఏపీఆర్జేసీ) నాగార్జునసాగర్ ఐదు దశాబ్దాల విద్యా ప్రస్థానానికి ప్రతీకగా స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధం అవుతోంది. డిసెంబరు 13, 14 తేదీల్లో నాగార్జునసాగర్‌లోని ఏపీఆర్జేసీ క్యాంపస్‌లో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు వేడుకల నిర్వహణ కమిటీ, ఏపీఆర్జేసీ సాగర్ పరివార్ ఏర్పాట్లు చేస్తోంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేడుకల నిర్వహణ కమిటీ చైర్మన్ ఏ.సైదారెడ్డి, వైస్ చైర్మన్, సాగర్ పరివార్ అధ్యక్షుడు ఎం.మల్లికార్జునరావు, కార్యదర్శి డాక్టర్ కె.వీరానంది, మీడియా, ప్రచార కమిటీ కో-చైర్మన్ నాగచారితో కలిసి స్వర్ణోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. కృష్ణానది తీరాన విద్యా విలువలకు, ప్రతిభా వికాసానికి ప్రతీకగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (ఏపీఆర్జేసీ) నాగార్జునసాగర్ 1975లో ఏర్పాటైందన్నారు. ఏపీఆర్జేసీ నాగార్జునసాగర్ కేవలం విద్యాసంస్థ కాదని, ప్రతీ విద్యార్థి హృదయంలో నిలిచిపోయిన భావోద్వేగమని అన్నారు. ఈ స్వర్ణోత్సవం సందర్భంగా గతాన్ని స్మరించుకోవడమేగాక, పూర్వ విద్యార్థులందరినీ ఒక కుటుంబంగా కలిపే ఆత్మ అన్నారు. ఏపీఆర్జేసీలో చదివి ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులు, అలాగే వైద్యులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి సంస్థకు గౌరవం తీసుకువచ్చారు. ఏపీఆర్జేసీ నాగార్జునసాగర్ క్యాంపస్‌లో డిసెంబరు 13, 14 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలకు సుమారు 3వేల మంది పూర్వ విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. వేడుకల్లో గురువులకు సత్కారం, క్యాంప్ ఫైర్ నైట్, క్యాంపస్ టూర్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వేడుకలకు పూర్వ విద్యార్థులందరికీ ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. వివరాలకు డాక్టర్ ఎ.రాజేశ్వర్‌ను మొబైల్ నెంబర్ 7702771372లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు సీహెచ్.రాజశేఖర్, సి.రమేష్, వంగ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంద్ విజయవంతం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శనివారం చేపట్టిన బీసీ బంద్ విజయవంతమైంది. స్థానిక సంస్థల్లో 42 శాతం జీవోను హైకోర్టు కొట్టివేయడాన్ని నిరసిస్తూ అన్ని బీసీ సంఘాలతో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాలతో పాటు వివిధ ప్రజా సంఘాల పిలుపు మేరకు వాణిజ్య, వ్యాపార, విద్యాసంస్థలను మూసివేశారు. ఆయా జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించారు. అన్నివర్గాలు బంద్‌లో పాల్గొనడంతో బంద్ విజయవంతమైంది.


కొండమల్లేపల్లిలో బీసీల ఆధ్వర్యంలో నిరసన



నల్లగొండలో బంద్‌తో మూతబడిన ఎన్‌పీటీ మార్కెట్


మిర్యాలగూడలో ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన


నిర్మానుష్యంగా నల్లగొండలోని క్లాక్‌టవర్ సెంటర్


నల్లగొండలో బైక్‌ర్యాలీలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి


నిర్మానుష్యంగా నల్లగొండ బస్టాండ్


మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ


మిర్యాలగూడలో ర్యాలీలో బైక్‌పై ఎమ్మెల్యే బీఎల్ఆర్


నకిరేకల్‌లో ర్యాలీలో బైక్‌పై ఎమ్మెల్యే వేముల వీరేశం


భువనగిరిలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు


నల్లగొండలోని బస్టాండ్ ఎదుట బీసీల ఆధ్వర్యంలో నిరసన



భువనగిరిలో మూతబడిన వ్యాపార సముదాయాలు


సూర్యాపేట డిపో ఎదుట అన్ని పార్టీల ఆధ్వర్యంలో ధర్నా


సూర్యాపేటలో బైక్ ర్యాలీలో టీఆర్‌పీ నాయకుడు జానయ్యయాదవ్

పర్యాటక పోలీసులు వచ్చేశారు


భువనగిరిలో ఖిల్లా సందర్శకులకు జాగ్రత్తలు వివరిస్తున్న పర్యాటక పోలీసులు

- పర్యాటకులకు భద్రత కల్పించడం
- పర్యాటకాన్ని ప్రోత్సహించడం లక్ష్యం
- యాదాద్రి భువనగిరికి 15 మంది, నల్లగొండకు 10 మంది

(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్): అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పర్యాటక రంగం ఒక టి.చారిత్రక, పురాణ నేపథ్యాలను తెలుసుకోవడానికి విజ్ఞాన, భక్తియాత్రలు, వృత్తిపరమైన ఇతర మానసిక ఒత్తిడిలను అధిగమించేందుకు విహారయాత్రలకు వెళ్తుండటం క్రమేపీ పెరుగుతోంది. విశిష్టత, ప్రాధాన్యత ఆధారంగా పలుప్రదేశాలను సందర్శిస్తున్న దేశీయ, విదేశీ పర్యాటకుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. అయితే ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పర్యాటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది. పర్యాటకుల భద్రతకు ఏ మాత్రం భంగం వాటిల్లినా సోషల్‌మీడియా ప్రభావంతో స్థానికంగా, దేశంలో చివరికి ప్రపంచ వ్యాప్తంగా స్వల్ప వ్యవధిలోనే సంచలంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి. అలాంటి ఘటనలతో ఆయా ప్రదేశాలు అంతిమంగా రాష్ట్ర పర్యాటక ప్రతిష్ఠకు భంగం కలుగుతోంది. ఈ నేపథ్యంలో బహుళ లక్ష్యాలతో ప్రభుత్వం పర్యాటక పోలీసు వ్యవస్థను రూపొందించింది. ఏఆర్ సివిల్ పోలీస్‌ల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 80మందిని పర్యాటక శాఖకు కేటాయించారు. వీరిని రాష్ట్రంలో పర్యాటకుల సంఖ్య అధికంగా ఉండే ప్రదేశాల్లో నియమించారు. ఈ మేరకు యాదాద్రిభువనగిరి జిల్లాకు 15మంది, నల్లగొండ జిల్లాకు 10మందిని మహిళా, పురుష పోలీసులను కేటాయించగా నిర్దేశిత సందర్శనీయ స్థలాల్లో విధుల్లో చేరారు.

యాదాద్రిభువనగిరికి 15 మంది, నల్లగొండకు 10మంది


యాదాద్రిభువనగిరి జిల్లాకు 15మంది, నల్లగొండ జిల్లాకు 10 మంది పర్యాటక పోలీసులను కేటాయించారు. ఈ మేరకు యాదాద్రిజిల్లాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆరుగురు, పోచంపల్లిలో ఐదుగురు, భువనగిరి ఖిల్లా వద్ద నలుగురు పోలీసులు విధులు నిర్వహించనున్నారు. నల్లగొండ జిల్లాలో బుధవారం నార్త్ విజయపురి ప్రాజెక్ట్ పెద్దవూరలో నలుగురు, ఛాయాసోమేశ్వరస్వామి ఆలయం, పానగల్‌లో ముగ్గురు, చెరువుగట్టు శ్రీపార్వతి జడలరామలింగేశ్వరస్వామి ఆలయంలో ముగ్గురు చొప్పున పర్యాటక పోలీసులు విధులు నిర్వహిస్తారు. వీరందరూ జిల్లా పర్యాటకశాఖ అధికారి పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తారు. అయితే వీరందరికీ పోలీస్‌శాఖ నిబంధనలే వర్తిస్తాయి. స్థానిక పోలీసులతో కలసి పనిచేయాలి.

పర్యాటక పోలీసుల విధులు

- పర్యాటక ప్రదేశాలను సందర్శించే దేశీయ, విదేశీ పర్యాటకులకు భద్రత కల్పించడం.
- రాష్ట్రానికి పెద్దసంఖ్యలో పర్యాటకులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర పర్యాటక రంగంపై అవగాహన కల్పించడం.
- పర్యాటక ప్రదేశాలపై ప్రచార కార్యకలాపాలు.
- పర్యాటకులకు సరైన భద్రత, జిల్లాలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని తెలియచేయడం.
- పర్యాటక ప్రాంతాల్లో నేరాలను అరికట్టడం, సందర్శకుల భద్రతకు ముఖ్యంగా మహిళా పర్యాటకులపై ప్రత్యేక శ్రద్ధ, పర్యాటక ప్రదేశాల్లో చిహ్నాలు, రవాణా కేంద్రాల వద్ద క్రమం తప్పకుండా గస్తీ, జనసమూహ నియంత్రణ.
- దారి తప్పిపోయిన పర్యాటకులను గమ్యస్థానాలకు చేర్చడం, స్థానిక ఆచారాలను తెలియజేయడం. అవసరమైన పర్యాటకులకు సహాయం, సమాచారం అందించడం.
- సందర్శకుల భద్రత తదితర అంశాల ద్వారా స్థానిక పర్యాటక ప్రదేశాలకు సానుకూల బ్రాండ్ ఇమేజ్ కల్పించడం.

పర్యాటక పోలీసులతో పర్యాటకులకు భద్రత

పర్యాటక పోలీసులతో పర్యాటకులకు భద్రత లభించనుంది. ఇప్పటివరకు వారి భద్రత స్థానిక సందర్శనీయ స్థలాల సిబ్బందిపైనే ఉండేది. దీంతో పలు సమస్యలు ఎదురయ్యేవి. ఇక నుంచి ఆ చిక్కులు తప్పడంతో పాటు పర్యాటక పోలీసుల విధులతో స్థానిక సందర్శనీయ స్థలాల బ్రాండ్ ప్రతిష్ఠ పెరగడం, అంతిమంగా తెలంగాణ టూరిజానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది.



- కే ధనుంజనేయులు, జిల్లా పర్యాటకశాఖ అధికారి, యాదాద్రి భువనగిరి.

ప్రజాబాటతో విద్యుత్ సమస్యల పరిష్కారం

భువనగిరి టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రజాబాటతో విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరిలో ప్రజాబాటను ప్రారంభించి, మాట్లాడారు. ప్రజాబాట పేరిట బస్తీలకు వచ్చే అధికారులు, సిబ్బందికి సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఎల్బీనగర్, రాంనగర్ ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేశారు. విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికి వేశారు. వినియోగదారులతో మాట్లాడారు. ఏడీఈ ఆనంద్‌రెడ్డి, ఇన్‌చార్జి డీటీ సత్యనారాయణరాజు, టౌన్ ఏఈ పీ సాయికృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కుంభం


నాంపల్లి కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ముట్టడి కేసులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. డీసీసీ అధ్యక్ష హోదాలో ఉండగా అప్పటి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రాజ్‌భవన్‌కు వెళ్తున్న క్రమంలో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా ఆయన నాంపల్లి కోర్టులో శనివారం హాజరై తమ వాదాన్ని వినిపించారు. ఆయన వెంట బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

దొంగకు దేహశుద్ధి, పోలీసులకు అప్పగింత


దొంగను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

నార్కట్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఒంటరిగా ఉన్న మహిళ పుస్తెల తాడును అపహరించిన దొంగను పట్టుకుని దేహశుద్ధి చేసిన గ్రామస్థులు ఆ దొంగను పోలీసులకు అప్పగించారు. అతడి నుంచి పుస్తెలతాడును స్వాధీనం చేసుకుని ఆమెకు అప్పగించారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని దాసరిగూడెంలో శనివారం ఈ ఘటన జరిగింది. దాసరిగూడెం గ్రామానికి చెందిన ఉప్పల సునీత భోజనం బాక్స్‌ను తీసుకుని నడుచుకుంటూ పత్తి చేనుకు వెళ్తోంది. అదే సమయంలో వచ్చిన ఓ యువకుడు ఏదో సమాచారం అడిగినట్టుగా నటించి సునీత మెడలోని సుమారు 3తులాల విలువైన పుస్తెలతాడును బలంగా లాగాడు. తేరుకున్న సునీత వెంటనే అతడిని ప్రతిఘటించే ప్రయత్నం చేసినా పుస్తెల తాడును తెంచుకుని పరుగెత్తాడు. దీంతో సునీత అరుపులు విని అదేదారిలో కారులో వెళ్తున్న గ్రామ మాజీ వార్డు సభ్యుడు పోగుల సైదులు, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డిలు ఆమె వద్దకు వెళ్లారు. జరిగిన విషయాన్ని ఆమె వివరించింది. అటు వైపుగా దొంగ పరిగెట్టడం గమనించిన ముగ్గురు అతడిని వెంబడించి పట్టుకున్నారు. వీరితో పాటు పరిసర పత్తి చేనుల్లో పనిచేసే ఇతర కూలీలు వచ్చి దొంగకు దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారమిచ్చారు. నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతికుమార్, వీపీవో సత్యనారాయణలు వచ్చి దొంగను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుడు మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన శివగా గుర్తించారు.

నిర్మాణంలో ఉన్న డ్రైనేజీలో పడి తీవ్రగాయాలు

చండూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : నిర్మాణంలో ఉన్న డ్రైనేజీలో పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చండూరులో జరిగింది. చండూరులో రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణం కోసం సాయిదుర్గా కమర్షియల్ కాంప్లెక్స్ ముందు తవ్విన గోతిపై స్లాబ్ వేయకుండా వదిలేశారు. కాంప్లెక్స్‌లో ఓ దుకాణం నిర్వహించే సంగెపు సుదర్శన్ రాత్రి దుకాణం ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో కాలు జారి నిర్మాణంలో ఉన్న డ్రైనేజీలో పడ్డాడు. దీంతో స్లాబ్‌పై మేకులు కడుపులో గుచ్చుకుని తీవ్రంగా గాయపడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రమాదానికి అధికారులు, కాంట్రాక్టర్ బాధ్యత వహించి సుదర్శన్ కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

నల్లగొండ క్రైం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆటోలో మరిచిపోయిన ల్యాప్‌టాప్‌తో పాటు నగదును తిరిగిచ్చి ఆటో డ్రైవర్ నిజాయితీని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే నెమ్మాని సంధ్య నల్లగొండ నుంచి మిర్యాలగూడకు ఆటోలో ప్రయాణించింది. ఆటో నుంచి దిగిన క్రమంలో తనకు సంబంధించిన ల్యాప్‌టాప్‌తో పాటు రూ.1500 నగదును మరిచిపోయింది. కొద్దిసేపటి తర్వాత గమనించిన ఆటోడ్రైవర్ ఎండీ లతీఫ్ ల్యాప్‌టాప్‌ను, నగదును టూటౌన్ పోలీసుస్టేషన్‌లో అప్పగించాడు. ఎస్ఐ సైదులు తన సిబ్బందితో విచారణ జరిపించి సంధ్యను సంప్రదించి ఆమెకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ లతీఫ్‌ను అభినందించి, ప్రశంసించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు, కానిస్టేబుల్ ఎంఏ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య


స్వామి(ఫైల్)

చౌటుప్పల్ రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన పల్లె స్వామి(50) కొంతకాలంగా అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీనికి తోడు ఉపాధి లేకపోవడంతో మనస్థాపానికి గురైన స్వామి హనుమాన్‌నగర్‌లోని అద్దె ఇంట్లో ఉరివేసుకున్నాడు. భార్య పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి రాగా భర్త ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. స్వామికి కుమార్తె ఉండగా వివాహమైంది.

దుబాయ్‌కు వెళ్తున్నానంటూ

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): 'దుబాయ్‌కు వెళ్తున్నా, మూడు నెలల వరకు తిరిగి రాను' అంటూ ఇంట్లో చెప్పిన సూర్యాపేట జిల్లాకు చెందిన యువకుడు హైదరాబాద్ నగర శివారులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఎర్కారం గ్రామానికి చెందిన బొర్ర నరేష్ కాలుష్య తనిఖీ వాహనంలో పనిచేస్తూ షేక్‌పేటలో ఉంటున్నారు. సెప్టెంబరు 29న ఇంట్లో నుంచి వెళ్లిన అతడు సోదరుడికి ఫోన్ చేసి దుబాయ్ వెళ్తున్నా, మూడు నెలల వరకు రానంటూ చెప్పాడు. అనంతరం అతడి ఫోన్‌స్విచ్ఛాఫ్ చేశాడు. మరుసటి రోజు అతడి సోదరుడు రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు పెట్టాడు. అయితే అతడు కవాడిపల్లి గుట్టల్లో ఉరేసుకుని ఉండగా శనివారం స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాలతో మృతుడి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. నరేష్ సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు తెలిపారు.

నందీశ్వరుడికి పంచామృత అభిషేకం


నందీశ్వరుడికి అభిషేకం నిర్వహిస్తున్న పండితులు

మేళ్లచెర్వు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ కాశీగా పేరొందిన సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులోని శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవస్థానంలో బహుళ త్రయోదశి సందర్భంగా శనివారం నందీశ్వరుడికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ప్రాతఃకాలమున గణపతిపూజ, పుణ్యాహవాచనం, మహాన్యాసపూర్వక, రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మహాలింగార్చన, పుష్పార్చన అనంతరం మహానివేదన, మంగళనీరాజనం, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం నందీశ్వరుడికి పంచామృతాలతో అభిషేకాన్ని వేదపండితులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఈవో నాగేళ్ల శంభిరెడ్డి, ఛైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, సభ్యులు కమతం శ్రీనివాసరావు, కర్నాటి సత్యనారాయణరెడ్డి, అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, సాయిమహేష్‌శర్మ, దేవాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక లారీ, ట్రాక్టర్ల పట్టివేత

కోదాడ రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను పట్టుకుని సీజ్ చేసినట్లు సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. తూర్పుగోదావరిలోని పత్తిపాడు నుంచి రెండు లారీల్లో ఇసుకను లోడ్ చేసుకుని హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. శనివారం తెల్లవారుజామున మండలంలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

డిండి : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు నల్లగొండ జిల్లా డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. దేవరకొండ మండలం తాటికోలు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను చెర్కుపల్లి స్టేజీ వద్ద రాత్రి 2గంటల సమయంలో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

త్వరగా పనులు చేపట్టాలి


ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చిలుకూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : భవిత కేంద్రం పనులను వెంటనే చేపట్టి, త్వరగా పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. చిలకూరు ఎమ్మార్సీ కార్యాలయంలో సుమారు రూ.10లక్షలతో నిర్మించనున్న భవితా కేంద్ర ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని ఆయన శనివారం పరిశీలించారు. తక్షణమే పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ధృవకుమార్, ఎంఈవో గురవయ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఏఎన్ఎం మృతి


సుజాత(ఫైల్)


వలిగొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ట్రాక్టర్, స్కూటీ ఢీకొని ఏఎన్ఎం మృతి చెందింది. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వలిగొండకు చెందిన పోలేపాక సుజాత అలియాస్ దేవరాయ సుజాత(43) వర్కట్‌పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తోంది. శనివారం విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో స్కూటీపై చిన్నకుమారుడు దేవాన్ష్‌తో కలిసి వస్తోంది. గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ ఎలాంటి హెచ్చరికలు లేకుండా కుడివైపుకు ట్రాక్టర్‌ను తిప్పాడు. ఫలితంగా ట్రాక్టర్ ట్రాలీ సుజాత స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుజాత, ఆమె కుమారుడు కిందపడ్డారు. ట్రాలీ సుజాత తలపై నుంచి వెళ్లింది.ఈ దుర్ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. చిన్న కుమారుడికి ఎడమ కాలుకు తీవ్ర రక్తస్రావం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. భర్త దేవరాయ కృష్ణ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అది హైనా పాదం


అనుమానాస్పద పాదముద్రలను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

భూదాన్‌పోచంపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం పిలాయిపల్లి సమీపంలో స్థానికులు గుర్తించిన పాదముద్రలు అడవి జంతువు హైనావి అని ఎస్ఐ కే భాస్కర్‌రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి దేశ్‌ముఖి గ్రామానికి వెళ్లే దారిలో బీఎస్‌సీపీఎల్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో చిరతపులి పాదముద్రలుగా అనుమానాస్పదంగా కనిపించడంతో ప్రజలు కలవరపడ్డారు. అయితే ఎస్ఐ భాస్కర్‌రెడ్డి శనివారం సమాచారం మేరకు ఫారెస్టు డిపార్ట్‌మెంట్ అధికారులు ఆయా పాదముద్రలు పరిశీలించారు. పాదముద్రలు చిరుతపులివి కావని, హైనా అనే అడవి జంతువువిగా వారు గుర్తించారు. ఈ ప్రాంతంలో పరిసర ప్రాంతాల ప్రజలు రాత్రివేళ వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాల్సిందిగా ఎస్ఐ తెలిపారు.

చింతపల్లిలో వ్యక్తి అదృశ్యం



చింతపల్లి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు నల్లగొండ జిల్లా చింతపల్లి ఎస్ఐ రాంమూర్తి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన పోలే వెంకటయ్య మానసిక స్థితి బాగాలేక తరచూ పలుగ్రామాలకు వెళ్తున్నాడు. రోజు మాదిరిగానే ఈ నెల 11న చింతపల్లికి వచ్చారు. సాయంత్రం 4.30 సమయంలో ఆటోఎక్కినట్లు బంధువులు గుర్తించారు. అనంతరం ఆయన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వెంకటయ్య ఆచూకీ తెలిసిన వారు 8712670230 ఫోన్ నెంబరుకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

విద్యా బోధనకు డిజిటల్ వెలుగులు

● ఖాన్ అకాడమి కంటెంట్‌తో సైన్స్, గణితంలో ఆన్‌లైన్ క్లాసులు ● హైస్కూళ్లు, జూనియర్ కళాశాల విద్యార్థులకు బోధన ● సమర్థవంతమైన పర్యవేక్షణకు రివార్డులు

తరగతి గదిలో విద్యా బోధనకు డిజిటల్ వెలుగులు అద్దేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బోధనాంశాలు మరింత సులువుగా విద్యార్థులకు అర్థమయ్యేలా చూసేందుకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేనున్నారు. హైస్కూల్, జూనియర్ కళాశాలస్థాయి విద్యార్థులకు రోజుకు గంటపాటు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టలలో తర్ఫీదు ఇచ్చేందుకు విద్యాశాఖ అధికారులు టైంటేబుల్‌ను నిర్ణయించే దిశగా ముందుకు సాగుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ)



రాష్ట్రంలో న్యాస్(ఎన్ఏఎస్), ఇతర మూల్యాంకనంలో అభ్యసన అంతరాలను పరిష్కరించేందుకు ఖాన్ అకాడమీ కంటెంట్‌ను ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. 6 నుంచి 10వ తరగతి హైస్కూల్, జూనియర్ కళాశాలల విద్యార్థులకు తరగతి బోధనకు అనుగుణంగా డిజిటల్ కంటెంట్ ఉపయోగించి ఫలితాలు మెరుగుపర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి పాఠశాలలకు డిజిటల్ లెర్నింగ్ పుస్తకాలను సైతం సరఫరాచేశారు. నల్లగొండ జిల్లాలో సుమారు 258 హైస్కూళ్లలో విద్యార్థులకు కేఏ కంటెంట్ అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే విద్యార్థులకు మెయిల్ ఐడీలు రూపొందించగా అక్టోబరు చివరివారం నుంచి వీడియోల ద్వారా లెర్నింగ్ క్లాసులు చేపట్టనున్నారు.

శిక్షణ పూర్తి

తరగతి గది బోధనతోపాటు ఖాన్ అకాడమీ ఇండియా కంటెంట్‌ను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించేలా సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం జిల్లా విద్యాధికారి, ఎంఈవోలకు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. గత ఏప్రిల్, మే నెలలో పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున శిక్షణా తరగతులను పూర్తిచేశారు. తరగతులవారీగా వారంలో రెండు రోజుల పాటు కేఏ కంటెంట్ వీడియోలు వీక్షించి అసైన్‌మెంట్‌లు పూర్తి చేసేలా చూడాల్సి ఉంది. తల్లిదండ్రుల స్మార్ట్‌ఫోన్ ద్వారా లేదా తరగతి గదిలోని డిజిటల్ క్లాస్‌రూమ్‌లలో విద్యార్థులు అభ్యసనను పూర్తి చేసేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది. డిజిటల్ లెర్నింగ్ బుక్స్ ద్వారా పిల్లలు ఆన్‌లైన్ మోసాల బారినపడకుండా అవగాహన పెంచేందుకు ఉపయోగపడతాయని అంటున్నారు. కోడింగ్, డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజైన్ థింకింగ్‌తోపాటు డిజిటల్ సిటిజన్‌షిప్‌పై అవగాహన పెంచేలాడిజిటల్‌లెర్నింగ్ బుక్స్ ఉపయోగపడతాయని అంటున్నారు.

అమలుకు సన్నాహాలు

శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కేఏ ప్లాట్‌ఫామ్‌లో పాఠశాలను నమోదు చేయడంతోపాటు గణితం, సైన్స్‌లకు సంబంధించి ఖాన్‌అకాడమీ(కేఏ) ప్లాట్‌ఫామ్‌లో ఇ-తరగతి గదిని సృష్టించి విద్యార్థులందరికీ పేరు, పాస్‌వర్డ్‌లను ఏర్పాటు చేసేలా చూడాల్సి ఉంది. సాధారణ తరగతి గదిలో ఉపాధ్యాయులు టాపిక్ బోధించిన తర్వాత ఆన్‌లైన్ కంటెంట్‌ను వీక్షించడానికి కే ప్లాట్‌ఫామ్‌లో విద్యార్థులకు అంశాన్ని కేటాయించి కంప్యూటర్ ల్యాబ్ గ్రూపు కార్యకలాపాల ద్వారా కేఏ వీడియోలు వీక్షించేలా చూడాల్సి ఉంటుంది. విద్యార్థులు వారి లాగిన్ల ద్వారా వారి వ్యక్తిగత ఖాతాలను యాక్సెస్ చేయడం ద్వారా అసైన్‌మెంట్‌లను పూర్తి చేయడం పర్యవేక్షించి ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించేలా కార్యాచరణ రూపొందించారు.

పాఠశాల టైంటేబుల్‌కు అంతరాయం కలుగకుండా వారానికి ఒక గణితం, సైన్స్ పీరియడ్లను రూపొందించి విద్యార్థులకు కేఏ వీడియోల వీక్షణకు అవకాశం కల్పించనున్నారు. ఈ విధమైన బోధనకు సంబంధించి పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి కేఏ కంటెంట్ గూర్చి వివరించాల్సి ఉందని అధికారులు అంటున్నారు. తల్లిదండ్రుల వద్ద స్మార్ట్‌ఫోన్‌లు ఉంటే వారంలో రెండు రోజులు.. రెండు గంటలపాటు దానిని తమ పిల్లలకు ఇవ్వవచ్చునని తెలియజెప్పాల్సి బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులది. సమావేశాల్లో పిల్లల పనితీరును తల్లిదండ్రులకు వివరించడం ద్వారా అభ్యసన పరిస్థితిని మరింతగా మెరుగుపరిచే అవకాశం ఉందని అంటున్నారు.

సమర్థవంతమైన పర్యవేణకు రివార్డులు

విద్యార్థుల అభ్యసనా ఫలితాలను మెరుగుపరిచేందుకు నూతనంగా వినియోగంలోకి తేనున్న కేఏ కంటెంట్ సమర్థవంతగా అమలయ్యేలా సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు, పాఠశాలల అధిపతులు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని అంటున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన ఉపాధ్యాయులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు విద్యార్థులను గుర్తించి కలెక్టర్, డీఈవోలు రివార్డులను అందజేసి ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు విద్యాధికారులు అంటున్నారు. కార్యక్రమ అమలును పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు నలుగురు, ఖాన్ అకాడమీనుంచి ముగ్గురు సభ్యులతో కలిసి కమిటీ పర్యవేక్షించేలా నిర్ణయించినట్లు తెలిపారు.

అవగాహన బలోపేతం

విద్యార్థుల భావనాత్మక అవగాహనను బలోపేతం చేయడం, పనితీరును ట్రాక్ చేయడం కోసం అవసరమైన సాధనాలతో ఉపాధ్యాయులకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఖాన్ అకాడమి కంటెంట్‌ను ఉపయోగించేందుకు విద్యాధికారులు నిర్ణయించారు. పాఠశాల విద్యాశాఖ పరిధిలోని మోడల్‌స్కూళ్లు, కేజీబీవీఎస్, టీఆర్ఈఐఎస్ ప్రభుత్వ, స్థానిక ఉన్నత పాఠశాల్లో సైన్స్ గణితం సబ్జెక్టలలో అభ్యాసన ఫలితాలు మెరుగుపరిచేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

విద్యార్థుల ఉన్నతికి దోహదం



పాఠశాలలోని విద్యార్థులకు గణితం, సైన్స్ సబ్జెకులపై ఉన్న బెరుకును తగ్గించి విద్యలో వారిని ఉన్నతులుగా తీర్చేదిద్దేందుకు కేఏ కంటెంట్ ఉపయోగపడుతుంది. ఖాన్ అకాడమీ రూపొందించిన సబ్జెక్ట్ వీడియోలను వీక్షించడంతోపాటు వ్యక్తిగతంగా విద్యార్థుల అభ్యసనను మెరుగుపరిచేవిధంగా ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉంటుంది. కార్పొరేట్‌స్థాయి విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా అమలు చేస్తాం.

ఉమ్మడి సైదిరెడ్డి, గెజిటెడ్ హెడ్‌మాస్టర్, చెన్నాయిపాలెం

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

● పూజల్లో పాల్గొన్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు



స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్యక్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు జరిగాయి. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠా మూర్తులను వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించి తులసీ దళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. అదేవిధంగా అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవార్లను ముగ్ధమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడికి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు వేదమంత్రాలు మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించిన అర్చకులు సాయంత్రం వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి మహామడపంలో స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్య రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 19,14,796 ఆదాయం సమకూరినట్లు ఇన్‌చార్జీ ఈవో గుగులోత్ రవినాయక్ తెలిపారు. కాగా, స్వామివారిని ఒలంపిక్ ఛాంపియన్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, మానవహక్కుల కమిషన్ సభ్యుడు కిషోర్ కుటుంబ సమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. స్వామివారి నిత్య కల్యాణోత్సవంలో సింధు కుటుంబం పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



నృసింహక్షేత్రంలో సింధు దంపతులు

నాణ్యమైన వైద్య సేవలందించాలి

● మెడికల్ బోర్డు కౌన్సిల్ సభ్యుడు రాజీవ్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రాజీవ్‌నాయక్

భానుపురి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): అర్హతలేని వ్యక్తులని కమీషన్స్ ద్వారా ప్రోత్సహించడం సరికాదని, ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలని రాష్ట్ర మెడికల్ బోర్డు కౌన్సిల్ సభ్యుడు రాజీవ్‌నాయక్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషన్లు, అనవసరమైన టెస్టులు, ఔషధ వినియోగం అనేవి ప్రజలను వేధిస్తున్నాయన్నారు. వ్యాపార దృష్టితో తీసుకునే నిర్ణయాలు రోగుల ప్రాణాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. కమీషన్లకోసం దళారులు అమాయక రోగులను ఖమ్మం తీసుకువెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన వైద్యుల ద్వారా మాత్రమే నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల సంఘం నాయకులు చింతరెడ్డి పాపిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బి.రమేష్, లింగస్వామి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, నరేష్, బుచ్చిబాబు, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

588.70 అడుగుల వద్ద సాగర్ నీటిమట్టం

నాగార్జునసాగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం శనివారం సాయంత్రానికి 588.70 అడుగులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా, శనివారం సాయంత్రానికి 588.70 అడుగులు (308.1702టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 9,302 క్యూసెక్కులు, ఎడమకాల్వ ద్వారా 8,454 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,779 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,200 క్యూసెక్కులు, వరదకాల్వ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 53,035 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 53,035 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతోంది.

మూసీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

కేతేపల్లి: మూసీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. హైదరాబాద్ నగరంతోపాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వరదనీరు వచ్చి ప్రాజెక్టులో చేరుతుంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది రోజులకుపైగా ఎత్తి ఉంచిన ఒక్కో క్రస్టుగేటును క్రమంగా మూసివేస్తూ నీటిమట్టాన్ని 645అడుగుల గరిష్ఠ స్థాయికి చేర్చుతున్నారు. ఈక్రమంలో శుక్రవారం సాయంత్రానికి 2502.06 క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో శనివారం సాయంత్రానికి కొంతమేర తగ్గి 2034.36క్యూసెక్కులు గా నమోదైంది. ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయినుంచి తగ్గకుండా ఉంచుతున్న అధికారులు ఎగువనుంచి వస్తున్న ఇన్‌ఫ్లోను ప్రాజెక్టు 8 క్రస్టుగేట్లను 2అడుగుల మేర ఎత్తడం ద్వారా 1319.55క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు విడుదలవుతున్న మరో 292.68క్యూసెక్కుల నీటిని కలుపుకుని ప్రాజెక్టు నుంచి మొత్తం 1663.85క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యంగల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 644.40అడుగులు(4.30టీఎంసీలు)గా ఉంది.



నిండుకుండలా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్

కాలం చెల్లిన మందులిచ్చారని..

● ఆస్పత్రి ఎదుట బాధితుడి నిరసన



ఆస్పత్రి ఎదుట నిరసన తెలుపుతున్న రోగి అంజయ్య, (ఇన్‌సెట్‌లో) కాలం చెల్లించిన మందు

తుర్కపల్లి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): వైద్యంకోసం ఆస్పత్రికి వెళితే కాలం చెల్లిన మందులిచ్చారంటూ బాధితుడు ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సంఘటన శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగింది. తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన తొలిచుక్క అంజయ్యకు మూడు రోజులక్రితం ఇనుప ముక్క దిగి కాలుకు గాయమైంది. చికిత్సకోసం మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి వచ్చాడు. డాక్టర్ రుచిరారెడ్డి అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి వాడాల్సిన మందులకు సంబంధించి చీటీ రాసి ఇచ్చారు. అంజయ్య ఆ మందుల చీటీని తీసుకొని మెడికల్ స్టోర్‌కు వెళ్లాడు. స్టాఫ్ నర్సు రజిత అతనికి కాలం చెల్లిన మందులు ఇచ్చిందని, దీనిపై ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో అంజయ్య అతని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై డాక్టర్ రుచిరారెడ్డిని వివరణ కోరగా కాలం చెల్లిన మందులు ఇవ్వడం సరికాదని, ఈ విషయంపై జిల్లా వైద్యాధికారికి నివేదిక అందజేస్తానన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

● తెలంగాణ సింగరేణి కాలరీస్ సంస్థ ప్రతినిధులు



జాబ్‌మేళా స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, సింగరేణి కాలరీస్ సంస్థ ప్రతినిధులు

హుజూర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఆర్డీవో శ్రీనివాసులు, తెలంగాణ సింగరేణి కాలరీస్ సంస్థ జనరల్ మేనేజరల్ మేనేజర్ డి.రామస్వామి, డిప్యూటీ జనరల్ మేనేజర్, ఆజ్మీరా తుల్జీరామ్ తెలిపారు. శనివారం పట్టణంలోని పాత విజ్ఞాన్ స్కూల్‌లో జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సుమారు 5వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు పెద్ద ఎత్తున ఈ నెల 25న జాబ్‌మేళా నిర్వహిస్తుందన్నారు. సింగరేణి సీఎండీ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లాంటి ప్రాంతాల నుంచి బడా కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొంటాయన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. యువతీ, యువకులకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమంలో జాబ్‌మేళా హెచ్ఆర్ పుల్లారి చందర్, రవికుమార్, సుధాకర్, కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్ రావు, కోడి ఉపేందర్, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఉద్దండు, కస్తాల సైదులు, దిల్లు, శేఖర్, అశోక్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కుందేలుకు శస్త్ర చికిత్స





దూడ, కుందేలుకు శస్త్ర చికిత్స చేస్తున్న డాక్టర్ పెంటయ్య

కోదాడ రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కుందేలు కాలుకు శస్త్ర చికిత్స చేసినట్లు స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య తెలిపారు. పట్టణానికి చెందిన ఏలూరి మహేశ్వరి పెంచుకుంటున్న మూడు నెలల కుందేలు పిల్ల ముందు కాలు ఎముకలు ప్రమాదంలో విరిగాయని, యజమాని శనివారం ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకురాగా పరీక్షించినట్లు తెలిపారు. కుందేలు కాలుకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ముక్కలు తెప్పించి విరిగిన ఎముకలను కలుపుతూ సిమెంట్ కట్టువేసి కాలును అతికించినట్లు వివరించారు. చికిత్స చేసి కుందేలుకి కాలు అతికించడంతో యజమాని హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో అనంతగిరి మండల పశువైద్యాధికారి సిరిపురపు సురేందర్, చంద్రకళ పాల్గొన్నారు.

దూడకు శస్త్ర చికిత్స

మలద్వారం లేకుండా పుట్టిన దూడకి శస్త్ర చికిత్సతో మలద్వారం ఏర్పాటు చేసినట్లు స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య తెలిపారు. మండలంలోని నెమలిపురి గ్రామానికి చెందిన వనపర్తి తిరుమలాచారి ఇంట్లో గేదెకి మూడురోజుల క్రితం మగదూడ పుట్టింది. కానీ పుట్టుకతోనే మలద్వారం లేకుండా దూడ పుట్టడంతో పొట్టలోని మలినాలు బయటకు రాక పొట్ట ఉబ్బి నొప్పితో ఇబ్బంది పడుతుంది. దీంతో దూడను శనివారం పశువైద్యశాలకు తీసుకురాగా, పరీక్షించి అత్యవసర శస్త్రచికిత్స చేసి పుట్టుకలో జన్యులోపం వలన మలద్వారం గొట్టం ఏర్పాటు కాకపోవడంతో పరీక్షించి లోపలినుంచి కృత్రిమ ద్వారం ఏర్పాటు చేసి మలం బయటకు రావడానికి మార్గం ఏర్పాటు చేశామన్నారు. ఈ శస్త్ర చికిత్సలో చంద్రకళ పాల్గొన్నారు.

సాగర్‌లో మధ్యప్రదేశ్ విశ్రాంత డీజీపీ



మ్యూజియంలో రిషికుమార్ శుక్లా

నాగార్జునసాగర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను శనివారం మధ్యప్రదేశ్ విశ్రాంత డీజీపీ, సీబీఐ మాజీ డైరెక్టర్ రిషి కుమార్ శుక్ల కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా ఆయన బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల, నాగార్జునకొండ మ్యూజియంను తిలకించారు. ఆయనవెంట బుద్ధవనం ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర ఉన్నారు.

వరికి ఎండు తెగులు తంటా

● సస్యరక్షణ చర్యలతో నివారణ ● ఏవో యం. పార్వతి చౌహాన్





ఎండుతెగులుతో దెబ్బతింటున్న వరి, ఏవో పార్వతి చౌహాన్

త్రిపురారం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వరి పంటలో సాధారణ బ్యాక్టీరియాతో ఆకు ఎండు తెగుళ్ల సోకి దిగుబడి తగ్గుతుంది. ఈ క్రమంలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని ఏవో ఎం.పార్వతి చౌహాన్ సూచించారు. ఎండు తెగుళ్ల నివారణ కోసం ఆమె పలు సూచనలు చేశారు.

● ఎండు తెగులు ముఖ్యంగా అధిక వర్షాలు, అధిక నత్రజని, ఎరువుల వినియోగం, పొలం గట్లపై పిచ్చిమొక్కలు పెరగడం వల్ల సోకుతుంది. ఈ తెగులు ఉన్నప్పుడు ఆకులపై పసుపు రంగు మచ్చలు ఏర్పడి ఎండిపోతాయి. వాటి నివారణకోసం సరైన మోతాదులో ఎరువులు వాడాలి. పొలం గట్లను శుభ్రంచేయాలి. తెగులు సోకిన మొక్కల నుంచి ఆరోగ్యకరమైన మొక్కలకు నీరు ప్రవహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లక్షణాలు

ఆకులపై తెలుత పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు ఆకుల అంచుల నుంచి ఎండి పోవడం మొదలవుతుంది. ఉదయం వేళ ఆకుల మీద పసుపు రంగు జిగురు లాంటి ద్రవం కన్పిస్తుంది. అది ఎండకు గట్టిపడి రాలిపోతుంది. ఆకులు గోధుమ రంగులోకి మారుతాయి.

సోకడానికి కారణాలు

ఎడతెరిపి లేకుండా రోజుల తరబడి వర్షాలు కురవడం. అధిక మోతాదులో నత్రజని, ఎరువులు వాడకం, పొలంగట్ల పై పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడం వంటివి ఎండు తెగుళ్ల సోకడానికి కారణాలు. పంట తెగుళ్లను తట్టుకోలేని రకాలను సాగు చేయడం, గతేడాది పంట అవశేషాలు విత్తనాల ద్వారా వ్యాప్తి చెందుతాయి.

నివారణ చర్యలు

సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే నత్రజని ఎరువులు వాడాలి. పొలం గట్లపై పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలి. తెగులు సోకిన మొక్కల నుంచి ఆరోగ్యకరమైన మొక్కలకు నీరు పారకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నాటే ముందు అంకురం ఏర్పడే దశలో ఎకరాకు 20 కిలోల చొప్పున పొటాష్ ఎరువు వేయాలి. తెగుళ్ల ఉంటే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్, నాలుగు గ్రాముల ప్లాంటోమైసిన్ లేదా నాలుగు గ్రాములు పోషామైసిన్, స్ట్రెప్టోసైక్లిన్ కలిపి 10-15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారీ చేయాలి.

రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్న బీజేపీ

నల్లగొండరూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): బీసీ బిల్లును 42శాతం అమలు చేయాల్సిన బీజేపీ రాష్ట్రంలో రెండు నాల్కల ధోరణి అవలంబిస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య ఆరోపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కోసం శనివారం చేపట్టిన బందులో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బంద్‌లో పాల్గొని నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ హాశం, శ్రీశైలం పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

శాలిగౌరారం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రతీ రైతు తాము పండించిన పత్తిని వ్యక్తిగతంతా విక్రయించుకోవాలంటే కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సౌమ్యశృతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ ఫోన్ నెంబర్ యాక్టివేషన్‌లో లేనివారు ఏఈవోల వద్ద యాక్టివేషన్ చేయించుకోవాలని సూచించారు.

ప్రశాంతంగా బీసీ బంద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ నల్లగొండ జిల్లాలో బంద్ ప్రశాంతంగా జరిగింది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోదరుడికి సంబంధించిన పవన్ మోటార్స్ షోరూంపై కొందరు వ్యక్తులు రాళ్లతో దాడి చేయడంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మునుగోడులో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు


నార్కట్‌పల్లిలో ఆందోళన



తిప్పర్తి : బంద్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


నల్లగొండలో లాయర్ల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన



నల్లగొండలో బంద్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు


నల్లగొండలో షోరూంను పరిశీలిస్తున్న పోలీసులు


నల్లగొండ బస్టాండ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కట్టంగూరులో...



శాలిగౌరారంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన


చిట్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



చండూరులో నిర్వహించిన బంద్‌లో పాల్గొన్న నాయకులు


చిట్యాల మండలం వెలిమినేడులో రహదారిపై బైఠాయిస్తున్న వారిని పక్కకు తీసుకెళ్తున్న పోలీసులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ తిప్పర్తి మండలంలో మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ ఆధ్వర్యంలో దుకాణ సముదాయాలను, బ్యాంకులను, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను మూయించి నినాదాలు చేశారు. అద్దంకి-నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తండు నర్సింహగౌడ్, సిరసవాడ సైదులు, కందుల లక్ష్మయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీను పాల్గొన్నారు.

చిట్యాలలో ద్విచక్ర వాహనర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, పోకల దేవదాస్, జడల చినమల్లయ్య, పొన్నం లక్ష్మయ్య, లింగస్వామి, నరేష్, సంజయ్‌దాస్, అక్బర్, నగేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

చండూరులో నిర్వహించిన కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, వైస్‌చైర్మన్ దోటి సుజాతవెంకటేష్‌యాదవ్, అనంత చంద్రశేఖర్‌గౌడ్, వెంకన్న, డాక్టర్ శ్రీనివాసులు, పెదగాని వెంకన్న, మల్లేశం పాల్గొన్నారు.

కేతేపల్లి మండలంలో జరిగిన కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, వివిధ పార్టీల నాయకులు బొజ్జ చినవెంకులు, కె.శ్రీనివాసయాదవ్, మారం వెంకటరెడ్డి, లూర్దు మారయ్య, బి.శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.

మునుగోడులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ, సంక్షేమ అనుబంధ సంఘాలు, అఖిలపక్ష నేతలు బూడిద లింగయ్యయాదవ్, బూడిద మల్లికార్జున్‌యాదవ్, గుంటోజు వెంకటాచారి, కృష్ణరజక, నరసింహగౌడ్ పాల్గొన్నారు.

నాంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు వెంకటయ్య, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, అంజాచారి, రమేష్, నర్సింహ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ బైపాస్ రోడ్డులో రాస్తారోకో నిర్వహించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం మెయిన్ సెంటర్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్, బీసీ జేఏసీ నాయకులు అర్రూరి వెంకటేశ్వర్లు, నూనె కోటి, తిరుగు రవి, సైదులుమాదిగ, కాశీరామ్, యేసుపాదం, ప్రమీల నవీన్‌రావు, చిరంజీవి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ ఐకాస కన్వీనర్ ఆందోజు మహేంద్రాచారి, బత్తుల ఊశయ్య, దూదిమెట్ల సత్తయ్య, దుబ్బాక శ్రీధర్, పుల్లెంల వెంకట్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కట్టంగూరులో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాద యాదగిరి, నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, పెద్ది యాదగిరి, శ్రీను, బిక్షం పాల్గొన్నారు.

బంద్‌లో పాల్గొన్న సీపీఐ నాయకులు

నల్లగొండరూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్‌లో శనివారం సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా బస్ డిపో ఎదుట నిరసన తెలిపి, అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ 78ఏళ్ల స్వాతంత్ర దేశంలో బీసీలు తమ వాటా కోరకు పోరాటం చేస్తున్నారని అన్నారు. ఇందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం ఇంకా అణచివేత చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, గురిజా రామచంద్రం, జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, సైదులు, కెఎస్ రెడ్డి, ఎనిన్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు


నల్లగొండలో బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

చెరువు మట్టి తవ్వి...

- ఇష్టానుసారం తవ్వకాలు, భారీగా ఏర్పడిన గుంతలు
- అడుగంటుతున్న భూగర్భజలాలు


రూపురేఖలు మారిపోయిన బుద్దారం చెరువు

నల్లగొండరూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): నీటి నిల్వలు పెంచేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెరువుల్లో ఇష్టానుసారం మట్టి తవ్వుతుండడంతో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో చెరువుల నుంచి ఇష్టానుసారంగా మట్టి తరలిస్తున్నారు. దీంతో చెరువుల్లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. మండలంలోని చెరువుల నుంచి అనుమతులు లేకున్నా వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు, రోడ్డు పనుల కోసం మట్టి తరలిస్తున్నారు. మండలంలోని బుద్దారం గ్రామంలోని నరస్ప చెరువు నుంచి మట్టి తవ్వి రోడ్డు, పనులకు, సమీపంలోని వెంచర్లు, ఇతర పనులకు తరలిస్తున్నారు. గ్రామస్థులు ఫిర్యాదు చేసినప్పుడు తవ్వకాలను అడ్డుకున్నట్లు అధికారులు హడాహుడి చేస్తుంటారు. కొన్ని రోజుల క్రితం గ్రామస్థుల ఫిర్యాదు మేరకు రెండు టిప్పర్లను అడ్డుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

అధికారుల నిర్లక్ష్యంతోనే



బుద్దారం గ్రామంలోని చెరువుల నుంచి సంవత్సరం కాలంగా మట్టి తవ్వుతు న్నారు. ఈ విషయంపై అనేకసార్లు ఇరిగేషన్ అధికారులు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయింది. భూగర్భజలాలు అడుగంటి పోతుంటే రోడ్డు, ఇతర అవసరాల కోసం చెరువు మట్టి తవ్వుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి చెరువు నుంచి మట్టి తవ్వకుండా చర్యలు తీసుకోవాలి.

తుమ్మల లింగస్వామి, బుద్దారం గ్రామస్థుడు


ఇష్టానుసారంగా మట్టి తరలించడంతో ప్రమాదకరంగా మారిన చెరువు

గ్రామాల అభివృద్ధికి యువత చేయూతనివ్వాలి

నల్లగొండరూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి యువత చేయూతనివ్వాలని చెన్నుగూడెం మాజీ సర్పంచ్ గుండెబోయిన శ్రీలతజంగయ్య అన్నారు. నల్లగొండ బాలికల జూనియర్ కళాశాల నుంచి ఎన్ఎస్ఎస్ క్యాంపును నర్సింగ్‌భట్ల గ్రామంలో నిర్వహించారు. గురువారం ఉమ్మడి నర్సింగ్‌బట్ల గ్రామంలో శనివారం నర్సింగ్‌బట్ల ప్రభుత్వ పాఠశాలలోని పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీలతజంగయ్య ప్రారంభించి మాట్లాడారు. చదువుతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలని అన్నారు. క్యాంపు పూర్తయ్యే వరకు గ్రామాల్లో నిర్వహించే విద్యార్థులకు అన్ని సదుపాయాలు చేయడంలో తమవంతు సహకారాలు అందిస్తామని అన్నారు. విద్యార్థులకు ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం టీ, స్నాక్స్, ఎగ్స్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోవర్ధన్, ఉపాధ్యాయులు అనిత, బిక్షపతి, స్వామి, శ్రీనివాస్, రజిత, శివాజీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ క్యాంపును ప్రారంభిస్తున్న మాజీసర్పంచ్ శ్రీలతజంగయ్య

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ రామకృష్ణ

తిప్పర్తి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. శనివారం తిప్పర్తి మండల పరిధిలోని జంగారెడ్డిగూడెం, తానేదార్‌పల్లి, గోదారిగూడెం, ఎర్రగడ్డలగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం హరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. నిర్వాహకులు రైతులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా రైతులు తమ ధాన్యాన్ని తొందరపడి మిల్లుల వద్ద తక్కువ ధరలకు విక్రయించుకోవద్దని సూచించారు. నాణ్యమైన ధాన్యం మార్కెట్‌కి తీసుకొచ్చి 72 గంటలలోపు మీ ఖాతాల్లో నగదు జమ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు నిర్వాహకులు, సీసీ ఎమెలియా, నిర్వాహకులు పాలడుగు మల్లయ్య, అండాలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.


ఎర్రగడ్డలగూడెం గ్రామంలో ధాన్యం కాంటాలను పరిచూస్తున్న తహసీల్దార్, ఏపీఎం


మడిగెల డిపాజిట్ రుసుము తగ్గింపు

చిట్యాల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): చిట్యాలలో ఈ నెల 25వ తేదీన వేలం నిర్వహించనున్న మార్కెట్ మడిగెల డిపాజిట్ రుసుము తగ్గిస్తున్నట్లు మార్కెట్ చైర్‌పర్సన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి తెలిపారు. మార్కెట్ యార్డులో శనివారం నిర్వహించిన జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రూ.30వేలు ఉన్న డిపాజిట్ రుసుము రూ.20 వేలు, దరఖాస్తు రుసుము రూ.2 వేల నుంచి రూ. వెయ్యి రూపాయాలకు తగ్గిస్తున్నట్లు తెలిపారు. మడిగెల కిరాయి కింది అంతస్థులో రూ.4200, పై అంతస్థులో రూ.3900 నిర్ణయించినట్లు తెలిపారు. వేలంలో మడిగె పొందిన వ్యక్తి మరొకరికి సబ్‌లీజు ఇవ్వకూడదని, మడిగెలలో ప్లాస్టిక్ బ్యాగులు విక్రయించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జానయ్య, డైరెక్టర్లు బూరుగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మార్కెట్ చైర్ పర్సన్ నర్రా వినోద

శ్రమదానంతో రోడ్లపై గుంతల పూడ్చివేత

నార్కట్‌పల్లి, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి నుంచి అమ్మనబోలుకు వెళ్లే రోడ్డులో ఇటీవల అక్కెనపల్లి గ్రామ పరిధిలో పలు చోట్ల భారీ వర్షాలకు రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలపై ప్రయాణిస్తూ పలువురు ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారినపడ్డారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. నిధులు లేవనే సమాధానమే వారికి వచ్చింది. ఈలోగా మరో ద్విచక్రవాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బీహార్‌కు చెందిన కార్మికుడు తన స్వస్థలం వెళ్లాక చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న అక్కెనపల్లి గ్రామానికి చెందిన మర్రి దేవేందర్, శిరబోయిన రాజు మరో ముగ్గురు స్నేహితులు కలత చెందారు. సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకున్నారు. వెంటనే సిమెంట్ కంకర తీసుకుని శ్రమదానంతో గుంతను పూడ్చారు. వారికి మద్దతుగా మరికొందరు నగదు, సిమెంటు రూపంలో సహకరించగా మరికొన్ని ప్రమాదకర గుంతలకు శ్రమదానంతోనే తాత్కాలిక మరమ్మతులు చేసి ఆదర్శంగా నిలిచారు.



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.70 (308.1702)	53,035	53,035
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.40 (4.30)	2,034.36	1,663.85
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (44.0352)	30,548	37,760

చికెన్ ధరలు | లైవ్ : రూ.142 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

చివరి రోజు భారీగా



నల్లగొండలో దరఖాస్తుదారులతో కిటకిట

జిల్లాలో 2025-27 ఎక్సైజ్ సంవత్సరానికి సంబంధించి 154 మద్యం దుకాణాలకు శనివారం చివరి రోజు భారీగా దరఖాస్తులు వచ్చాయి. గడువు ముగిసే సమయానికి ఇంకా దరఖాస్తుదారులు వేచి ఉండడంతో వారందరి నుంచి దరఖాస్తులను రాత్రి వరకు తీసుకున్నారు. మొత్తంగా 4,610 దరఖాస్తులు వచ్చాయి.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

- బంద్ అయినా టెండర్ల దాఖలుకు బారులు తీరిన ఆశావహులు
- ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసిన ఎక్సైజ్‌శాఖ
- రాత్రి వరకు కొనసాగిన దరఖాస్తుల ప్రక్రియ

రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగినప్పటికీ మద్యం టెండర్ల కోసం రామగిరిలోని జిల్లా ఎక్సైజ్‌కార్యాలయం, మిర్యాలగూడ రోడ్డులోని ఎక్సైజ్‌స్టేషన్ వద్ద అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. శనివారం రద్దీ ఉంటుందనే అంచనాతో ముందస్తుగానే ఆయా కార్యాలయాల్లో అదనపు కౌంటర్లు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. జిల్లాలో శనివారం ఒక్కరోజే సాయంత్రం అధికారికంగా గడువు ముగిసిన సమయానికి 1,120 దరఖాస్తులు రాగా, రాత్రి 7గంటల వరకు ఈ సంఖ్య 1,885 దాటింది. సెప్టెంబరు 26నుంచి మొదలైన దరఖాస్తుల ప్రక్రియలో ఈ నెల 17 వరకు మొత్తం 2,439 దరఖాస్తులు రాగా, శనివారం రాత్రి 2,171 దరఖాస్తులు రాగా, మొత్తం 4,324వచ్చాయి. దరఖాస్తుదారులు క్యూలో వేచిఉండడంతో వారందరి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఎక్సైజ్‌శాఖ సమయాన్ని సడలించడంతో రాత్రి 12గంటల వరకైనా అందరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఎక్సైజ్ జిల్లా అధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని దర్వేశిపురం మద్యం దుకాణానికి అత్యధికంగా టెండర్లు దాఖలయ్యాయి. జిల్లాలో 154 దుకాణాల్లో ఎస్టీల కు 4, ఎస్సీల కు 14, గౌడ సామాజికవర్గానికి 34 షాపులు కేటాయించా రు. జనరల్ దుకాణాలకు, ప్రధానంగా మండలాల్లో ఒక్కోదుకా ణం ఉన్న చోట, పట్టణాల్లో, జాతరలు, ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లోని దుకాణాలు, జాతీయరహదారులు, పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లోని దుకాణాలకు ఎక్కువ దరఖాస్తులు వస్తాయని భావించినట్లే శనివారం సాయంత్రం వరకు ఉన్న సమాచారం మేరకు దర్వేశిపురంలోని దుకాణానికి 132, వెలిమనేడు దుకాణానికి 72, కంచనపల్లికి 66 దరఖాస్తులు వచ్చాయి. తుది వివరాలు ప్రకటిస్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

గతం కంటే తగ్గిన దరఖాస్తులు

జిల్లాలో 2023-25 ఎక్సైజ్ సంవత్సరంలో భారీగా దరఖాస్తులు నమోదయ్యాయి. అప్పుడు రూ.2లక్షల నాన్‌రీఫండబుల్ ఫీజు కొనసాగింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఆ ఎక్సైజ్ సంవత్సరం పరిధిలోకి వస్తాయనే అంచనా ఉండడం, అంతకుముందే జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో భారీగా మద్యం విక్రయాలు నమోదవడం వంటి కారణాలతో ఆ ఏడాది టెండర్ల గిరాకీ భారీగా కొనసాగింది. అప్పటి టెండర్లలో మొత్తం 154 దుకాణాలకు 7,057 దరఖాస్తులు రాగా, రూ.141.114 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరడం రికార్డుగా నమోదైంది. ఈసారి టెండర్ ఫారాల ధర రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచడంతో పాటు ఎన్నికల వంటి భారీ కార్యక్రమాలు లేకపోవడంతో దరఖాస్తులు తగ్గినట్టు భావిస్తున్నారు. దరఖాస్తు ఫీజు ధర పెంచడంతో దరఖాస్తుల సంఖ్య తగ్గినా ఆదాయం తగ్గకపోవచ్చని ఎక్సైజ్‌శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం 4,610 దరఖాస్తులు రాగా, రూ.138.30కోట్ల ఆదాయం సమకూరింది.

అత్యధికంగా దర్వేశిపురం దుకాణానికి దరఖాస్తులు

కనగల్,అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): దర్వేశిపురం మద్యం షాపు అత్యధికంగా 144 దరఖాస్తులతో జిల్లాలో వరుసగా రెండోసారి తొలిస్థానంలో నిలిచింది. కనగల్ మండలంలో నాలుగు మద్యం దుకాణాలు ఉండగా,టెండర్ ఫీజు పెంచడంతో దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. గత టెండర్‌తో పోల్చితే 79 దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. దరఖాస్తులు తగ్గినా పెంచిన టెండర్ ఫాజు కారణంగా ఆదాయం మాత్రం పెరిగింది. కనగల్ వైన్స్-1కు 51 దరఖాస్తులు, కనగల్-2కు 34, చెట్లచెన్నారం 43, దర్వేశిపురం దుకాణానికి అత్యధికంగా 144 చొప్పున మొత్తం 351 దరఖాస్తులు వచ్చాయని నల్లగొండ ఎక్సైజ్ సీఐ శివప్రసాద్ తెలిపారు.

బంద్ ప్రభావంతో డీడీల కోసం పాట్లు

మద్యం టెండర్లకు చివరి రోజే బీసీ బంద్ కొనసాగడంతో పలువురు దరఖాస్తుదారులు డీడీలు, చలానాలు తీసేందుకు ఇబ్బందులు పడ్డారు. బంద్ నేపథ్యంలో బ్యాంకులు తలుపులు వేసుకొని కార్యకలాపాలు కొనసాగించడంతో డీడీలు, చలానాలు తీసేందుకు వెళ్లిన మద్యం వ్యాపారులు ఇబ్బందిపడ్డారు. చాలా సమయం వర కు తలుపులు తీయకపోవడంతో బ్యాంకు అధికారులతో పరిచయం ఉన్న వారు ఫోన్లు చేసి షట్టర్లు తీయించి డీడీలు తీసి, వాటిని దరఖాస్తు ఫారాలతో కలిపి సమర్పించారు. బీసీ బంద్ విషయంలో ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ బ్యాంకులపై ఆ ప్రభావం ఉండకపోవచ్చనే అభిప్రాయంతో పాటు, పలువురు అప్పటికప్పుడు దరఖాస్తులు చేయాలని నిర్ణయించుకొని రావడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని భావిస్తున్నారు.

బంద్ సక్సెస్

- స్తంభించిన జనజీవనం
- సంపూర్ణ బంద్ పాటించిన వ్యాపార వాణిజ్య సంస్థలు
- మధ్యాహ్నం తర్వాతే రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు
- రూ.70లక్షలకు పైగా ఆదాయం కోల్పోయిన సంస్థ
- కార్ షోరూంపై బీజేపీ కార్యకర్తల దాడి





నల్లగొండ బస్టాండ్‌లో అఖిలపక్షం ఆందోళన

నల్లగొండ/నల్లగొండ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు గళమెత్తాయి. ర్యాలీలు, రాస్తారోకోలు, నినాదాలతో జిల్లా మార్మోగింది. జనజీవనం పూర్తిగా స్తంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ప్రశాంతంగా సాగింది. జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోదరుడికి చెందిన పవన్‌మోటార్స్ షోరూంపై కొందరు బీజేపీ కార్యకర్తలు రాళ్లతో దాడిచేయడంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. రీజియన్ పరిధిలోని ఏడు డిపోల పరిధిలో మధ్యాహ్నం 2.30గంటల తరువాతే బస్సులు నడిచాయి. దీంతో ఆర్టీసీ రూ.70లక్షల వరకు ఆదాయం కోల్పోయింది. బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. శనివారం తెల్లవారు జామున 4గంటల నుంచే బీసీ సంఘం నాయకులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు బస్టాండ్‌కు చేరుకొని బస్సులను కదలనివ్వలేదు. అనంతరం పోలీసుల అనుమతితో డిపోల నుంచి బస్సులు కదిలాయి. బీసీ బంద్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు వామపక్షాలు మద్దతిచ్చాయి. విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సినిమా థియేటర్లు, పెట్రోల్‌బంకులు, హోటళ్లు మూతపడ్డాయి. రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండలో నిర్వహించిన బంద్‌లో ఎమ్మెల్యే బాలునాయక్‌తో పాటు అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారు. పీఏపల్లి, కొండమల్లేపల్లి, చండూరు, చింతపల్లితో పాటు అన్ని మండలాల్లో బంద్ విజయవంతమైంది. తిరుమలగిరి (సాగర్), నకిరేకల్, దామచర్ల, కట్టంగూర్‌లో బంద్ ప్రశాంతంగా సాగింది. నల్లగొండలో జరిగిన బంద్‌లో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, వైద్యుల సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, చీర పంకజ్‌యాదవ్, కొండూరు సత్యనారాయణ, బోనగిరి దేవేందర్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, పిల్లి రామరాజుతో పాటు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

రిజర్వేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది



నల్లగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

నల్లగొండ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. బీసీ బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్జీ కళాశాల మీదుగా రామగిరి, బస్టాండ్, ప్రకాశంబజార్, దేవరకొండ రోడ్డు, డీఈవో ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశంలో మార్పు కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి గవర్నర్‌కు పంపామని, రిజర్వేషన్లకు బీజేపీనే మొదటి నుంచి మోకాలడ్డుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు న్యాయం చేసేలా కృషి చేశారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పున్న కైలాష్‌నేత, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్‌సుందర్, కత్తుల కోటి, తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో ఏపీ గవర్నర్ పర్యటన

- స్వాగతం పలికిన నల్లగొండ, పల్నాడు జిల్లా కలెక్టర్లు
- సాగర్‌లో తెలంగాణ, నాగార్జునకొండపై ఏపీ పోలీసుల పటిష్ఠ భద్రత
- నాగార్జునకొండలో మ్యూజియాన్ని ఆసక్తిగా తిలకించిన గవర్నర్



నాగార్జునసాగర్ హిల్‌కాలనీ హెలీప్యాడ్ వద్ద ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాగార్జునసాగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. శనివారం ఉదయం 11 గంటలకు విజయవాడ నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.50 గంటలకు బీసీ గురుకుల పాఠశాల మైదానంలో ఉన్న హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. నాగార్జునసాగర్‌కు చేరుకున్న ఆయనకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏపీ రాష్ట్రం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, పల్నాడు ఎస్పీ కృష్ణారావు పుష్పగుచ్ఛాలు, బుద్ధుడి ప్రతిమను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్‌లో 12 గంటలకు పర్యాటకశాఖ అతిథిగృహం విజయవిహార్‌కు చేరుకున్నారు. అక్కడ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం 3.20 వరకు విశ్రాంతి తీసుకొని 3.30 గంటలకు హిల్‌కాలనీ డౌన్ పార్క్ వద్ద ఉన్న లాంచీస్టేషన్‌కు చేరుకొని అక్కడ నుంచి ప్రత్యేక లాంచీలో జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు 4.30 గంటలకు చేరుకున్నారు. అక్కడ మ్యూజియం, బౌద్ధమత స్తూపాలను, నమూనాలను, బుద్ధుడి బంగారు ధాతువును తిలకించారు. మ్యూజియంలో భద్రపరిచిన బౌద్ధమత నమూనాలను ఆసక్తిగా తిలకించారు. తిరిగి సాయంత్రం 6.30 గంటలకు విజయవిహార్ అతిథిగృహానికి చేరుకున్నారు. శనివారం రాత్రి బస చేసి ఆదివారం ఉదయం సాగర్ ప్రధాన డ్యాంను సందర్శించి తిరిగి సాయంత్రం విజయవాడకు బయలుదేరి వెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పర్యటన సందర్భంగా సాగర్ హిల్‌కాలనీలో తెలంగాణ పోలీసులు, నాగార్జునకొండపై ఏపీ పోలీసులు పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, విద్యుత్, పర్యాటక, నీటిపారుదల, ఫుడ్‌సేఫ్టీ, పోలీస్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, ట్రాఫిక్ పోలీస్, తదితర శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యా బోధనకు ‘డిజిటల్’ వెలుగులు

● ఖాన్ అకాడమి కంటెంట్‌తో సైన్స్, గణితంలో ఆన్‌లైన్ క్లాసులు

రాష్ట్రంలో న్యాస్(ఎన్ఏఎస్), ఇతర మూల్యాంకనంలో అభ్యసన అంతరాలను పరిష్కరించేందుకు ఖాన్ అకాడమీ కంటెంట్‌ను ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. 6 నుంచి 10వ తరగతి హైస్కూల్, జూనియర్ కళాశాలల విద్యార్థులకు తరగతి బోధనకు అనుగుణంగా డిజిటల్ కంటెంట్ ఉపయోగించి ఫలితాలు మెరుగుపర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి పాఠశాలలకు డిజిటల్ లెర్నింగ్ పుస్తకాలను సైతం సరఫరాచేశారు.

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ)

7

స్కూల్ బస్సులను బాధ్యతతో నడపాలి

డీఎస్పీ శివరాంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ బస్సు డ్రైవర్లు అన్ని జాగ్రతలు తీసుకొని బాధ్యతతో నడపాలని డీఎస్పీ శివరాంరెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోడం ప్రతీ ఒక్కరిని కలిసివేసిందన్నారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు డ్రైవర్లు జాగ్రత పాటించాలన్నారు. వాహనాలు కండీషన్‌లో ఉండాలని, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, టూటౌన్ సీఐ రాఘరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, టూటౌన్ ఎస్ఐ సైదులు, జయకర్, నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరావు

మిర్యాలగూడ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక అమరవీరుల స్మారక భవన్‌లో శనివారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. పోడు భూములకు పట్టాలు, సంక్షేమ హాస్టళ్లలో మెస్‌చార్జీల పెంపు ఉద్యమాలతోనే సాధ్యమైనట్లు తెలిపారు. తెలంగాణలో సోయం బాపురావు, తెల్ల వెంకట్రావు లాంటి వారు సమాజ వ్యతిరేకులుగా మారి గిరిజన తెగల మధ్య వైరుధ్యాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి నిధులు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. తండాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నికున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా ధరావత్ రవీందర్, కార్యదర్శిగా ధీరావత్ రవినాయక్, ఉపాధ్యక్షుడిగా ధనావత్ రవి, సహాయకార్యదర్శి బాదావత్ శ్రీను ఎన్నికయ్యారు.

పర్యాటక పోలీసులు వచ్చేశారు

- పర్యాటకులకు భద్రత కల్పించడం
- పర్యాటకాన్ని ప్రోత్సహించడం లక్ష్యం
- యాదాద్రి జిల్లాకు15 మంది కేటాయింపు
- జిల్లాకు 10 మంది

6

వరికి ఎండు తెగులు

● సస్యరక్షణ చర్యలతో నివారణ

7

588.70 అడుగుల వద్ద సాగర్

డిసెంబరు 13, 14న సాగర్ ఏపీఆర్జేసీ స్వర్ణోత్సవం



హైదరాబాద్‌లో స్వర్ణోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు

పంజాగుట్ట, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (ఏపీఆర్జేసీ) నాగార్జునసాగర్ ఐదు దశాబ్దాల విద్యా ప్రస్థానానికి ప్రతీకగా స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధం అవుతోంది. డిసెంబరు 13, 14 తేదీల్లో నాగార్జునసాగర్‌లోని ఏపీఆర్జేసీ క్యాంపస్‌లో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు వేడుకల నిర్వహణ కమిటీ, ఏపీఆర్జేసీ సాగర్ పరివార్ ఏర్పాట్లు చేస్తోంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేడుకల నిర్వహణ కమిటీ చైర్మన్ ఏ.సైదారెడ్డి, వైస్ చైర్మన్, సాగర్ పరివార్ అధ్యక్షుడు ఎం.మల్లికార్జునరావు, కార్యదర్శి డాక్టర్ కె.వీరానంది, మీడియా, ప్రచార కమిటీ కోచైర్మన్ నాగచారితో కలిసి స్వర్ణోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. కృష్ణానది తీరాన విద్యా విలువలకు, ప్రతిభా వికాసానికి ప్రతీకగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (ఏపీఆర్జేసీ) నాగార్జునసాగర్ 1975లో ఏర్పాటైందన్నారు. ఏపీఆర్జేసీ నాగార్జునసాగర్ కేవలం విద్యాసంస్థ కాదని, ప్రతీ విద్యార్థి హృదయంలో నిలిచిపోయిన భావోద్వేగమని అన్నారు. ఈ స్వర్ణోత్సవం సందర్భంగా గతాన్ని స్మరించుకోవడమేగాక, పూర్వ విద్యార్థులందరినీ ఒక కుటుంబంగా కలిపే ఆత్మ అన్నారు. ఏపీఆర్జేసీలో చదివి ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులు, అలాగే వైద్యులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి సంస్థకు గౌరవం తీసుకువచ్చారు. ఏపీఆర్జేసీ నాగార్జునసాగర్ క్యాంపస్‌లో డిసెంబరు 13, 14 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలకు సుమారు 3వేల మంది పూర్వ విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. వేడుకల్లో గురువులకు సత్కారం, క్యాంప్ ఫైర్ నైట్, క్యాంపస్ టూర్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వేడుకలకు పూర్వ విద్యార్థులందరికీ ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. వివరాలకు డాక్టర్ ఎ.రాజేశ్వర్‌ను మొబైల్ నెంబర్ 7702771372లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు సీహెచ్.రాజశేఖర్, సి.రమేశ్, వంగ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ****

మిర్యాలగూడ

నాగార్జునసాగర్, దేవరకొండ

8 www.andhrajyothy.com ● ఆదివారం 19 అక్టోబరు 2025

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

మిర్యాలగూడటౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజన్ అన్నారు. బీఎంఎస్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే, బాక్సింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులు భవిత్, దేవాంశ్, భవిష్య, శ్రవణ్‌కుమార్‌లను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా జయరాజన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే మేటి కళాశాలల్లో ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందవచ్చన్నారు.

బలమైన సంకల్పంతోనే రిజర్వేషన్ల బిల్లు

● బీసీల బంద్ విజయవంతం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. జిల్లాలో నిర్వహించిన బీసీ సంఘాల జేఏసీ నేతలు, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, విద్యార్థి సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. పలు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బంద్‌కు మద్దతు ప్రకటించారు. మండలంలో దుకాణాలను, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు.

మిర్యాలగూడలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బలమైన సంకల్పంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్ల బిల్లు రూపొందించారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో చేపట్టిన బంద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యా లీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాం గ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, నీరుకంటి నారాయణ, నాయకులు స్కైలాబ్‌నాయక్, బా లు, ప్రసాద్ పాల్గొన్నారు.


దేవరకొండలో బంద్‌కు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్, సీపీఐ నేతలతో కలిసి బస్టాండ్ ఎదుట ధర్నాలో పాల్గొని మాట్లాడారు. రిజర్వేషన్లను ప్రభుత్వం అమలు చేస్తుంటే కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ అడ్డుపడుతున్నారని అన్నారు. బీసీ బంద్‌తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎన్‌వీటీ, రమేష్‌నాయక్, వేణుధర్‌రెడ్డి, వెంకటయ్య, రాంసింగ్ పాల్గొన్నారు.


గుర్రంపోడులో రాస్తారోకో చేస్తున్న నాయకులు


మిర్యాలగూడలో నిర్వహించిన రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు


నిడమనూరులో నిర్వహించిన రాస్తారోకో

విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ల పాత్ర అభినందనీయం

హాలియా, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమని ఎంఈవో గుండా కృష్ణమూర్తి అన్నారు. హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఇటీవల గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా పదోన్నతి పొందిన అన్నాబత్తుల శైలజకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల మానసిక స్థితిని గ్రహించి వారికి విద్యనందించడంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా ఉపాధ్యాయులను సమన్వయం చేయడంలో ఆమె కృషి ఎనలేనిదన్నారు. అనంతరం శైలజ మాట్లాడుతూ విద్యాలయమే మన ఇళ్లుగా విద్యార్థులే మన పిల్లలుగా బోధన జరిగినప్పుడే ఫలితం సాధ్యమవుతుందని అన్నారు. బోధన కేవలం జ్ఞానం అందించడమే కాదు అది విలువలతో కూడుకున్నదై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయురాలు శైలజబాలకృష్ణ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, నర్సింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, అరవింద్, నోవా, రవీందర్, అంజయ్య, చంద్రయ్య, సైదిరెడ్డి, రవి, ముజాయిత్ అలీ, నాగేశ్వర్‌రావు, సుందరయ్య, ప్రసాద్, మహిళా ఉపాధ్యాయురాలుపార్వతమ్మ, కృష్ణవేణి, శకుంతల, కృష్ణవేణి, శ్రీదేవి, వసంత, మాధవి, రాయల్, కల్పలత పాల్గొన్నారు.


టీచర్ శైలజబాలకృష్ణను సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు